సింగిల్ విండో గోదాం ప్రారంభం

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 11 : తెలకపల్లి మండలంలోని పెద్దూరులో ఆదివారం నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేశ్‌రెడ్డి సింగిల్‌విండో గోదాం, వ్యాపార సముదాయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగిల్‌విండోవారు రూ.కోటి 30 లక్షల వ్యయంతో గోదామును నిర్మించి రైతులకు అందుబాటులోకి తీసుకురావడం హర్షించదగ్గ విషయమన్నారు. అంతేకాకుండా ఈగోదాం నిర్మాణానికి ఉచితంగా స్థలాన్ని ఇచ్చిన దాతలను అభినందించారు. గోదాం నిర్మాణం వల్ల రైతులకు ఎంతో మేలు జరగనుందని తెలిపారు. ఈప్రాంతంలో అత్యధికమంది వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని, వారికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి సింగిల్ విండోవారు గోదాంను నిర్మించడం జరిగిందన్నారు. ఆయనతో పాటు డీసీబీ సీఈవో లక్ష్మయ్య, ఎంపీపీ మధు, జెడ్పీటీసీ సుమిత్ర, సింగిల్‌విండో చైర్మన్ భాస్కర్‌రెడ్డి, కార్యదర్శి ధర్మవీర్‌తో పాటు ఆయా గ్రామాల ఎంపీటీసీలు, విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.

గోదాంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

ఆపద మొక్కులవాడు ఆనందగిరి వెంకన్న

- బిజినేపల్లిలో ఈ నెల 14 నుంచి మార్చి 7 వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు

వేంకటేశ్వరస్వామి మూలవిరాట్

బిజినేపల్లి, ఫిబ్రవరి 11: ఆపదలో భక్తుల మొక్కులను తీర్చే వెంకన్న స్వామిగా మండల కేంద్రంలోని ఆనందగిరి లక్ష్మీవేంకటేశ్వరస్వామి ప్రసిద్ధి చెందారు. ఈనెల 14 నుంచి వచ్చేనెల 7వరకు వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ప్రత్యేకాధికారి తాసీల్దార్ రాములు, పంచాయతీ కార్యదర్శి మహేశ్ తెలిపారు. నెలరోజుల పాటు జాతర ఉంటుందని పేర్కొన్నారు.

14 నుంచి బ్రహ్మోత్సవాలు..

ఈనెల 14న గ్రామంలో ఉత్సవ విగ్రహాల ఊరేగింపు గుట్ట పైకి తీసుకెళ్లడం, 15న ఆనందగిరి లక్ష్మీవేంకటేశ్వరస్వామి కల్యాణం, 16న రథోత్సవం, 17న దొప్పోత్సవం, ఎద్దుల బండ్ల ఊరేగింపు, 18న చక్ర తీర్థోత్సవం, ఉత్సవాల ముగింపు వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

మాజీ సర్పంచ్‌కు అవార్డు

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 11: మండల పరిధిలోని అప్పాజిపల్లి మాజీ సర్పంచ్ తిరుపతమ్మకు బహుజన సాహిత్య అకాడమీ(బీఎస్ఏ) ఆధ్వర్యంలో జాతీయ ఉత్తమ సర్పంచ్ అవార్డును అందజేశారు. ఈమేరకు ఆమెకు తిరుపతిలో నిర్వహించిన వేడుకల్లో బీఎస్ఏ ప్రెసిడెంట్ నల్లా రాధాకృష్ణ, రాష్ట్ర ప్రెసిడెంట్ గౌతమ్ చేతులమీదుగా అవార్డును అందజేశారు. ఈసందర్భంగా తిరుపతమ్మను మండలంలోని పలువురు మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు అభినందించారు.

అవార్డును అందుకుంటున్న అప్పాజిపల్లి మాజీ సర్పంచ్ తిరుపతమ్మ

ప్రారంభమైన వెంకన్న బ్రహ్మోత్సవాలు

బిజినేపల్లి, ఫిబ్రవరి 11: పాలెంలో శ్రీ అలివేలుమంగ సమేత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా ఆలయంలో స్వామివారికి అభిషేకం, కోయిల్ అల్వార్ తిరుమంజనం, విద్యారాధన, పాలెం పూర్వ విద్యార్థుల సేవా సమితి, చైతన్య కల్చరల్ క్లబ్ ఆధ్వర్యంలో మండలస్థాయి పద్యపఠన పోటీలు నిర్వహించారు. రాత్రికి స్వామి,అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఆలయం నుంచి గ్రామ పురవీధులగుండా హంస వాహనంపై ఊరేగించారు.

పూజలు చేస్తున్న అర్చకులు

జ్ఞాన సరస్వతి ఆలయంలో గోపద్మ వ్రతం

ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

నాగర్‌కర్నూల్‌టౌన్, ఫిబ్రవరి 11 : జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో శాస్త్రోక్తంగా గోపద్మ వ్రతాలను ఆదివారం నిర్వహించినట్లు దేవాలయ ప్రధాన అర్చకులు నవీన్‌కుమార్ తెలిపారు. అలాగే నవగ్రహ హోమాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో దేవాలయ ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య, ఆలయ చైర్మన్ విశ్వనాథం, శివశంకర్, నారాయణరెడ్డి, వరలక్ష్మి, పాండురంగయ్య, భక్తులు ఉన్నారు.

నాగర్‌కర్నూల్ వాసికి డాక్టరేట్

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 11: నాగర్‌కర్నూల్ నివాసి, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల సీపీడీసీ సభ్యులు రిటైర్డ్ లెక్చరర్ ప్రతాప్ కౌటిల్య గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. గ్లోబల్ ఉమెన్ పీస్ యూనివర్సిటీ(జీహెచ్‌పీ యూనివర్సిటీ) వైస్ చాన్సలర్ వెంకటేశన్, చెన్నై భారతీయ విద్యాభవన్‌లో సైన్స్‌లో చేసిన కృషికి గాను శనివారం ప్రదానం చేశారు. ఈసందర్భంగా సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ నరేశ్‌బాబు, రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ రాజేందర్‌సింగ్, జాతీయ పోషకాహారం సంస్థ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ భానుప్రకాశ్‌రెడ్డి, నెల పొడుపు సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు వనపట్ల సుబ్బయ్య, సీనియర్ జర్నలిస్టు కందికొండ మోహన్, ముచ్చర్ల దినకర్, కల్వకోలు మద్దిలేటి, ఎదిరేపల్లి కాశన్న కౌటిల్యకు శుభాకాంక్షలు తెలిపారు.

డాక్టరేట్‌ను అందుకుంటున్న ప్రతాప్ కౌటిల్య

SHRIRAM Finance వాహనములు అమ్మబడును

SNo.	VEHICLE NO.	DISCRIPTION	MODEL
1	TS31B-8373	JOHN DEERE 5045	2018

పై వాహనం తేది : 13-02-2024 నాడు వేలం వేయబడును
అడ్రస్: శ్రీరామ్ ఆటో మాల్ యార్డ్, భూత్పూర్, మహబూబ్‌నగర్
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
హౌస్ నెం.20-15/4/A/1, 1వ అంతస్తు, శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కాంప్లెక్స్, LIC ఆఫీస్ ప్రక్కన, నాగర్‌కర్నూల్ రోడ్, అచ్చంపేట -509375. నాగర్‌కర్నూల్ జిల్లా. తెలంగాణ రాష్ట్రం. సెల్: 98483 21685

బీఆర్ఎస్ హయాంలోనే గ్రామీణ కళలకు ప్రాధాన్యం

- ఘనంగా కోలాటాలు
- హాజరైన బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు

వంగూరు, ఫిబ్రవరి 11 : ప్రత్యేక రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామీణ కళలను వెలికి తీశారని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు అన్నారు. మండలంలోని కోనేటిపూర్‌లో శనివారం రాత్రిపార్టీ ఆధ్వర్యంలో కోలాట ఆటలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గువ్వల హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించి కోలాట ఆటలను తిలకించారు. అనంతరం కళాకారుల కు మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కనుమరుగైన గ్రామీణ కళలను ప్రత్యేక రాష్ట్రం లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెలికి తీయడం తో పాటు వారిని ఎంతగానో ప్రోత్సహించారన్నారు. తెలంగాణ గ్రామీణ కళలకు దేశంలోనే ఎంతో గుర్తింపు తీసుకురావడానికి కేసీఆర్ ఎంతోకృషి చేశారన్నారు. ప్రభుత్వం మారినా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించడం తెలంగాణ సాంప్రదాయానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం గ్రామీణ కళలను ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు గణేశ్‌రావు, నరేందర్‌రావు, పుల్లయ్యయాదవ్, ప్రశాంత్‌రావు, అంజీ, జగన్, పూర్ణచందర్ పాల్గొన్నారు.

కళాకారులకు మెమొంటోలు అందజేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గువ్వల బాలరాజు

లౌకిక విలువలుగల వ్యక్తి గౌస్‌మొహినొద్దీన్

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, పెన్షనర్ల సంఘం నాయకులు

- పుస్తకావిష్కరణలో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

అచ్చంపేట, ఫిబ్రవరి 11: నల్లమల ప్రాంతంలో గొప్ప లౌకిక విలువలు కలిగిన వ్యక్తి దివంగత గౌస్‌మొహినొద్దీన్ అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆదివారం పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో విశ్రాంత హెచ్ఎం గౌస్‌మొహిమొద్దిన్ రాసిన హిందూ ధర్మము, ఇస్లాం పుస్తకావిష్కరణ సభకు హాజరై మాట్లాడారు. వేలాదిమందికి విద్యాబుద్ధులు నేర్పిన గౌస్‌మొహిమొద్దిన్, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది సమాజానికి అందించారని, మతసామరస్యాన్ని కాపాడి, సమాజం ఉన్నతి కోసం పాటుపడ్డారన్నారు. గౌస్‌మొహిమొద్దిన్ యూటీఎఫ్ సంఘం వ్యవస్థాపకుల్లో ఒకరని, మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. ఆయన జీవించి ఉన్నంత కాలం మానవ విలువలతో ఆదర్శంగా ఉన్నారని పలువురు ప్రసంగించారు. పెన్షనర్ల భవనానికి గౌస్‌మొహిమొద్దిన్ పేరు పెట్టాలని అచ్చంపేట మాజీ సర్పంచ్ గార్లపాటి సుదర్శన్ అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పెన్షనర్లు సన్మానించారు. కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, జాంగీర్‌నాయక్, సురేందర్‌రెడ్డి, జగాల్‌రెడ్డి, జాకీర్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యాశాఖపై చిన్నచూపు

- హాస్టళ్లలో విద్యార్థుల నిరసన

కొల్లాపూర్, ఫిబ్రవరి 11: రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపులో ప్రాధాన్యం ఇవ్వలేదని ఎస్ఎఫ్ఐ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆదివారం పట్టణంలోని ఎస్సీ ఏ బాలుర హాస్టల్‌లో విద్యార్థులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యత ఇవ్వకుండా తీవ్ర ద్రోహం చేశారని విమర్శించారు. హాస్టల్ విద్యార్థుల మెస్‌చార్జీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై కనీసం అసెంబ్లీ సమావేశాల్లో స్పష్టత రాని పరిస్థితి ఉన్నదని విచారం వ్యక్తం చేశారు. మూడేండ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం శోచనీయమని విమర్శించారు. బడ్జెట్‌లో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌లో విద్యారంగానికి 7.8శాతమే కేటాయించిందని రామకృష్ణ పేర్కొన్నారు. బడ్జెట్‌ను వెంటనే సవరించి 30శాతం నిధులను విద్యారంగానికి కేటాయించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు శివకుమార్, నవీన్ పాల్గొన్నారు.

పెంట్లవెల్లి లో..

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 11: మండలంలోని జటప్రోల్‌లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు నిరసన కార్యక్రమం చేపట్టారు. అసెంబ్లీ బడ్జెట్‌లో విద్యారంగానికి నిధుల కేటాయింపు సరిగా లేదని ఎస్ఎఫ్ఐ కొల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడు తరుణ్ అన్నారు. తక్షణమే బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రవీణ్, జశ్వంత్, చరణ్, కార్తీక్, యశ్వంత్, మల్లేశ్ ఉన్నారు.

కొల్లాపూర్ ఎస్సీ హాస్టల్ వద్ద నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థులు

దివ్యాంగులకు వీల్‌చైర్ అందజేత

చారకొండ, ఫిబ్రవరి 11 : మండలంలోని జూపల్లిలో సత్య హరిచంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు వీల్‌చైర్లను సంస్థ చైర్మన్ రాములుయాదవ్ ఆదివారం అందజేత చేశారు. ఆపదలో ఉన్న పేదలకు ఆదుకోవడమే లక్ష్యమని ఆయన చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీరాములు, వెంకటయ్య, సత్యనారాయణ, రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి

లింగాల, ఫిబ్రవరి 11: క్రీడల్లో గెలుపు ఓటములను సమానంగా తీసుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని బంజారా నాయకులు రాజు, శంకర్‌రాథోడ్, బాలాజీ అన్నారు. బంజారుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో బంజార సూపర్‌కింగ్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. పోటీల్లో మొత్తం 16జట్లు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భద్రు, శంకర్‌లాల్, శంకర్‌నాయక్, గోపాల్, హన్మంతునాయక్, దేవేందర్, శశిధర్, సునిల్, రాజ పాల్గొన్నారు.

పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి

నాగర్‌కర్నూల్, ఫిబ్రవరి 11: పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి సందర్భంగా ఆదివారం జిల్లాకేంద్రంలోని భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ జాతీయవాదానికి నిర్దేశకుడు పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ అన్నారు. కార్యక్రమంలో రాము, రాజేశ్వర్‌రెడ్డి, ప్రమోద్‌కుమార్, సంజయ్‌కుమార్, మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

కబడ్డీ సబ్ జూనియర్ బాలబాలికల జట్టు ఎంపిక

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 11 : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కబడ్డీ సబ్ జూనియర్ విభాగంలో 24 మంది ఎంపికయ్యారు. క్రీడాకారుల ఎంపిక కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాంనాయక్ ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఎంపికైవారిని సూర్యపేట జిల్లాలో నిర్వహించనున్న జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, నిర్వాహకులు తదితరులు తెలిపారు.

గృహజ్యోతి దరఖాస్తుదారుల ధ్రువీకరణ పత్రాల సేకరణ

కొల్లాపూర్, ఫిబ్రవరి 11: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల్లో భాగంగా గృహజ్యోతి పథకం కింద ఇదివరకు చేసుకున్న దరఖాస్తుదారుల్లో అర్హులైన వారిని గుర్తించి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేందుకు మున్సిపల్ అధికారులు ఇండ్లకు వెళ్లి వివరాలు సేకరించారు. పట్టణంలోని 8వ వార్డులో లక్ష్మీవేణుగోపాల్‌యాదవ్ ఆధ్వర్యంలో ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. అయితే దరఖాస్తుదారుల నుంచి ఆధార్‌కార్డు, కొత్త రేషన్‌కార్డు, కరెంట్ బిల్లు, ప్రజాపాలన కార్యక్రమంలో చేసుకున్న దరఖాస్తు రసీదును మున్సిపల్ సిబ్బంది సేకరించారు.

కాండం తొలుచు పురుగు నివారణపై అవగాహన

బిజినేపల్లి, ఫిబ్రవరి 11: వరి పంటలో కాండం తొలుచు పురుగు నివారణపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆదివారం మంగనూర్ గ్రామంలో రైతులకు అవగాహన కల్పించారు. వరిలో ఉత్పత్తిని తగ్గించే చీడపీడల్లో ప్రధానమైనది కాండం తొలుచు పురుగని అన్నారు. దీనిని తొలిదశలోనే ఎండుగడ్డి రంగులో ఉన్న రెక్కల పురుగు, దాని గుడ్ల సముదాయం ఆధారంగా గుర్తించవచ్చన్నారు. అలా గుర్తించలేనప్పుడు ఎకరాకు 3, 4 లింగాకర్షక బుట్టలు అమర్చి, ఒక బుట్టకు వారానికి 25 నుంచి 30 మగరెక్క పురుగులు ఉంచితే సస్యరక్షణ చర్యలు చేపట్టవచ్చన్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు

పెంట్లవెల్లి, ఫిబ్రవరి 11: బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే కేసులు నమోదు చేస్తామని పెంట్లవెల్లి ఎస్సై రామన్‌గౌడ్ హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పాఠశాలలు, ఆలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాలను అడ్డాగా చేసుకున్న మద్యంప్రియులు ఇప్పటికైనా పద్ధతి మార్చుకోపోతే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

గిరిజన క్రీడాకారులకు వాలీబాల్, కబడ్డీ పోటీలు

కొల్లాపూర్, ఫిబ్రవరి 11: ఈనెల 17న సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి మహాబోగ్ బండార్ సందర్భంగా 15, 16తేదీల్లో కొల్లాపూర్‌లోని గిరిజన భవన్ వద్ద కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న తాలూకాలోని గిరిజన తండాల క్రీడాకారులు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

ప్రశాంతంగా తెలంగాణ గురుకుల పరీక్ష

మన్ననూర్‌లో పరీక్ష కేంద్రాలను పరిశీలిస్తున్న తాసీల్దార్ శ్రీకాంత్

అమ్రాబాద్, ఫిబ్రవరి 11: 2024-25వ సంవత్సరానికి గాను 5వ తరగతిలో గురుకుల పాఠశాలల ప్రవేశాలకు తెలంగాణ ప్రభుత్వం ఆదివారం టీజీ సెట్ గురుకుల పరీక్ష నిర్వహించింది. ఈ సందర్భంగా మన్ననూర్‌లోని గురుకుల, సంక్షేమ పాఠశాల పరీక్ష కేంద్రాలను మండల తాసీల్దార్ శ్రీకాంత్ పరిశీలించారు. రెండు పరీక్ష కేంద్రాల్లో మొత్తం 768 మంది విద్యార్థులకుగాను 721 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 47 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు.

లింగాలలో..

లింగాల, ఫిబ్రవరి 11: స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఆదివారం నిర్వహించిన టీజీసెట్ ఐదో తరగతి ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలస్వామి మాట్లాడుతూ 2024-25 విద్య సంవత్సరంలో 5వతరగతి ప్రవేశాలకు నిర్వహించిన పరీక్షకు 432మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.

కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం

కల్వకుర్తి రూరల్, ఫిబ్రవరి 11 : మండలంలోని తర్నికల్ గ్రామ శివారులో ప్రమాదవశాత్తు కారు ఢీకొన్న ఘటనలో తాడూరు మండలం మేడిపూర్ గ్రామానికి చెందిన పరుశురాములు(35) మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకున్నది. ఎస్సై మాధవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపూర్‌కు చెందిన పరుశురాములు కల్వకుర్తి వచ్చి బైక్‌పైన తిరుగువెళ్తుండగా కారు ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కల్వకుర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆదివారం మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసున మోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్లు ఎస్సై పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో వాసవీమాత ఆత్మార్పణ దినోత్సవం

కల్వకుర్తి, ఫిబ్రవరి 11 : పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ఆదివారం వాసవీమాత ఆత్మార్పన దినోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం అమ్మవారికి అభిషేకాలు, సామూహిక కుంకుమార్చనలు చేశారు. అనంతరం హోమం నిర్వహించి అమ్మవారిని అగ్నిప్రవేశం చేయించారు. పూజా కార్యక్రమానికి భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ చైర్మన్ రమేశ్‌బాబు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు రామకృష్ణ, ఆర్య వైశ్య సంఘ నాయకులు రమేశ్, జగదీశ్వర్, శ్రీధర్, రా జయ్య, శేఖర్, ఆంజనేయులు, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

మన్ననూర్‌లో..

అమ్రాబాద్, ఫిబ్రవరి 11: మండలంలోని మన్ననూర్‌లో ఆర్యవైశ్యుల కులదేవత కన్యకా పరమేశ్వరీదేవి ఆత్మార్పణ దినోత్సవాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు పలువురు మాట్లాడుతూ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్యుల ఆత్మగౌరవం, శాంతికోసం యుద్ధం వద్దని అగ్నికి ఆహుతైన ఈ మాఘ మాస శుద్ధ విదియ రోజును ఆత్మార్పణ దినోత్సవంగా జరుపుకొంటామని తెలిపారు. ఆత్యాగాలను స్మరించుకుంటూ పూజలు చేసి, మొక్కులు చెల్లిస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

మన్ననూర్‌లో ఆత్మార్పణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్న ఆర్యవైశ్యులు

సంత్ సేవాలాల్ నూతన కార్యవర్గం ఎంపిక

తిమ్మాజిపేట, ఫిబ్రవరి 11: మండల సంత్ సేవాలాల్ కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తుల్జానాయక్, ఉపాధ్యక్షులుగా రాఘవేందర్, గుంత రవి, ప్రధాన కార్యదర్శిగా శంకర్, కోశాధికారిగా వి.శంకర్‌ను, పలుతండాలకు చెందిన మరికొందరిని సభ్యులుగా ఎన్నుకున్నారు. సమావేశంలో గిరిజన నాయకులు హుస్సేని, తార్‌సింగ్, గోపాల్‌నాయక్ ఉన్నారు.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌పై దాడి తగదు

ఉప్పునుంతల, ఫిబ్రవరి 11: ఆదివారం అచ్చంపేట వ్యవసాయ మార్కెట్‌లో మహిళా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అరుణ దాడి, తెలంగాణ ప్రజానీకానికి తీరని అవమానమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్‌రావు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు మహిళపై ఇలాంటి దౌర్జన్యానికి దిగడం ఏమాత్రం సబబు కాదని, ఇలాంటి ఘటనలు కొద్దిరోజులుగా జరుగుతున్నా స్థానిక ఎమ్మెల్యే రైతులతో గానీ, కొనుగోలుదారులతో గానీ మాట్లాడలేదని పేర్కొన్నారు. ఒక పథకం ప్రకారం ఉసిగొలిపి దాడి చేయించారని తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

నేడు బీఆర్ఎస్ కార్యకర్తలసమావేశం

కల్వకుర్తి, ఫిబ్రవరి 11 : నియోజకవర్గస్థాయి బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని సోమవారం స్థానిక సీకేఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి మాజీమంత్రి నిరంజన్‌రెడ్డి, ఎంపీ రాములు, పార్టీ అధ్యక్షుడు గువ్వల బాలరాజు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. సమావేశంలో ఇటీవల పదవీ విరమణ పొందిన సర్పంచులకు, ఉపసర్పంచులకు, పాలకవర్గ సభ్యులకు గ్రామ పంచాయతీల వారీగా సన్మానం నిర్వహిస్తున్నామని, అదే విధంగా కృష్ణా ప్రాజెక్టులపై ఈ నెల 13న నల్గొండలో నిర్వహించే కేసీఆర్ బహిరంగసభను విజయవంతం చేసే విషయమై కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని మాజీ ఎమ్మెల్యే పేర్కొన్నారు. కార్యక్రమానికి నియోజకవర్గానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన కోరారు.

ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

అమ్రాబాద్, ఫిబ్రవరి 11: ఇంటర్ ద్వితీయ సంవత్సర ప్రాక్టికల్స్ ఆదివారం ప్రారంభమయ్యాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో అమ్రాబాద్, మన్ననూర్ గురుకుల కళాశాల విద్యార్థులు హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

బిజినేపల్లి, ఫిబ్రవరి 11: మండల కేంద్రం బిజినేపల్లిలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

గిరిజన ఉద్యోగుల సంఘం కార్యవర్గం ఎన్నిక

అచ్చంపేట, ఫిబ్రవరి 11: అచ్చంపేట డివిజన్ గిరిజన ఉద్యోగుల సంఘం కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. పట్టణంలోని గి